## కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదు

అమరావతి:వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలను పెంచబోదు మరో సారి సభా ముఖంగా స్పష్టం చేశారు. నేడు అసెంబ్లీలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ చార్జీలను వైసీపీ నాయకులే పెంచి, వాటిపై వాళ్లే ధర్నాలు చేసి, సభలో ఏమీ తెలియనట్టు ప్రశ్నలు అడుగుతున్నారని మండిపడ్డారు. ఇదొక వింత సాంప్రదాయమని పేర్కొన్నారు. వారం రోజులు తిరగక ముందే మండలిలో అడిగిన ప్రశ్నలే.. మళ్లీ అసెంబ్లీలో అడిగి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భాద్యతారాహిత్యంతో వైసీపీ సభ్యులు సభకు రాకపోయినా సరే... ప్రభుత్వం తరపు నుంచి బాధ్యతాయుతంగా సభ్యులు అడిగిన ప్రతీ ప్రశ్నకు సమాధానం ఇస్తున్నామని తెలిపారు. 2022-23, 2023-24 ఏడాదికి గాను వైసీపీ ప్రభుత్వం ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం మోపిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గతంలో 2014-19 వరకు మా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయేనాటికి మిగులు విద్యుత్ తో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని చెప్పిన మంత్రి... గత ఐదేళ్లలో విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం విచ్చిన్నం చేసిందని స్పష్టం చేశారు. జగన్ అనాలోచిత చర్యలతో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని వైసీపీ నాయకులపై మండిపడ్డారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను కూడా వైసీపీ నాయకులు తరిమి కొట్టారని పేర్కొన్న మంత్రి గొట్టిపాటి... గత టీడీపీ హయాంలో 8 గిగావాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసిన విషయాన్ని సభలో ప్రస్తావించారు. అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసిన వైసీపీ ప్రభుత్వం వేల కోట్లు దోపిడీ చేశారని ఆరోపించారు.

## బిఆర్ఎస్ నాయకులు బండ్ల సురేష్ కి మాతృ వియోగం నివాళులు అర్పించిన డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ.

పాలేరు మార్చి 09( ప్రజా కలం న్యూస్)



తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బండ్ల సురేష్ మాతృమూర్తి బండ్ల లక్ష్మమ్మ(80)శనివారం సాయంత్రం వారి స్వగృహంలో కన్నుమూశారు.ఆమె భౌతికకాయాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,నాయకులు,ఉద్యోగులు ఆదివారం సందర్శించి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన లక్ష్మమ్మ మరణం తీరని లోటని అన్నారు.నిజాయితీ,నిబద్ధత కి మారుపేరుగా నిలిచిన లక్ష్మమ్మ తన సంతానాన్ని అత్యుత్తమ విలువలతో ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులని చేశారని కొనియాడారు.అనంతరం లక్ష్మమ్మ కుమారులు బండ్ల సురేష్, నాగేశ్వరావు సోదరులను పరామర్శించి ఓదార్చారు.అధైర్య పడొద్దు అండగా ఉంటామని డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లచ్చిరెడ్డి,నాయకులు పోలేపొంగు వెంకటేశ్వర్లు, గంటా కృష్ణ,మంచా నాయక్,ఆర్మీ రవి, డిపిఎం పోలేపొంగు ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.



పాలేరు మార్చి 09( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని ఆదివారం బల్లెపల్లి ఎన్ ఎఫ్ ఎన్ స్కూల్ ఎదురుగా,అరుణాచల్ నగర్ లో కూసుమంచి మండలం,లాల్ సింగ్ తండ కు చెందిన ధరావత్.లాల్ సింగ్ & సంధ్య, నూతన గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొని నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

## ఏ ఐ యం లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు

### -మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక పురోగతి సాధించాలి

### -ఏ ఐ యం స్కూల్ ప్రిన్సిపాల్.... రెంటల. నాగభూషణం

**ప్రజాకలం ప్రతినిధి పాల్వంచ మార్చి 09:**

పాల్వంచ ఏ ఐ యం హై స్కూల్ నందు శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ ఐ యం స్కూల్ ప్రిన్సిపాల్ రెంటల. నాగభూషణం హాజరై స్కూల్ మహిళా టీచర్స్ కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం జరిగింది.అనంతరం స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి ఉపాధ్యాయులను శాలువా మెమెంటో తో




సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగభూషణం మాట్లాడుతూ మహిళలు నేడు అని రంగాల్లో రాణించాలని కోరారు కృషి పట్టుదలతో పనులను సకాలంలో పూర్తి చేయగల సత్తా కలవారు, నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకుంటే భవిష్యత్తులో మహిళాభ్యున్నతి సాధ్యమన్నారు. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే తన కుటుంబాన్ని బలపరుస్తూ సమాజాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు మహిళా సాధికారత కై ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ యం స్కూల్ అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం నియోజకవర్గం యంఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన ప్రదర్శన

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం మర్చి 09:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం యం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యమం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనుకు శ్రీనివాస్ మాదిగ బొక్క రాంబాబు మాదిగ కొప్పుల తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేల్పుల సూర్య వాణి మాదిగ జిల్లా అధ్యక్షురాలు తెల్లం సమ్మక్క ఎంఎస్పి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి




మాట్లాడుతూ .... పద్మశ్రీ కృష్ణ మాదిగ పిలుపులో భాగంగా ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ పరీక్షా ఫలితాలు నిలిపేయాలని ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా చేసిన అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ తో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకే ఉందనీ, ఆగస్టు 1న సుప్రీంకోర్టు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అదే రోజు నిండు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటన చేయడంతో పాటు,గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణను వర్తింపజేసి ఉద్యోగ నియామకాలు చేస్తామని స్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో చేశారని గుర్తు చేశారు. ఈ నెల 12 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం చేస్తామని చెప్పి మరో వైపు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష ఫలితాలు వెల్లడిస్తామని టీజీపీఎస్సీ నుంచి పత్రికల్లో ప్రకటనల చేయించటంతో మా జాతి ప్రజలు మరోసారి మోసాని గురవుతారని, ఒకవేళ అదే జరిగితే, మాదిగ లు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారుమంచి సతీష్ మాదిగ మండల ఉపాధ్యక్షులు తోకల దుర్గ ప్రసాద్ మాదిగ తిప్పనపల్లి సమత మాదిగ మండల ఉపాధ్యక్షులు వి ఎచ్ పి ఎస్ నరేంద్ర కొక్కిరపాటి వెంకటేశ్వర్లు మాదిగ తోకల వెంకటేశ్వర్లు మాదిగ గౌరవ సలహాదారులు బొక్క పున్నయ్య మాదిగ మేడ్చల లక్ష్మణ్ మాదిగలి తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండలంలోని పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాళ, సండ్ర.

పాలేరు మార్చి 09( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల పరిధిలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆదివారం పర్యటించారు. రాజుపేట



బజారు గ్రామంలోని ఇటీవల మరణించిన మృతుల్లో కుటుంబాలని పరామర్శించి కందాల ఉపేందర్ రెడ్డి. అనంతరం ఆ గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి, సుస్మిత రెడ్డి, రిసెప్షన్ కు హాజరైన కందాల, సండ్ర, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జక్కేపల్లి గ్రామంలోని భగవాన్ శ్రీ సత్యసాయి ప్రేమాయణం మొదటి వార్షికోత్సవానికి హాజరైన మాజీఎమ్మెల్యే కందాల. అదే గ్రామానికి చెందిన కొత్త తిరుపతమ్మ పరామర్శించారు. అనంతరం కార్యకర్తలతో బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, మాజీ పలు ప్రజాప్రతినిధులు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

